సాక్షి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 23 సెప్టెంబర్ 2024 : పేజీలు 8


## టెక్నీషియన్ల సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే



కడప సిటీ మేజర్ న్యూస్ : నగరంలోని టివి టెక్నీషియన్ల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని కడప ఎమ్మెల్యే ఆర్.మాధవి రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక వైఎస్సార్ ప్రెస్ క్లబ్ లో కడప సిటి టివి టెక్నీషియన్ల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రానిక్స్ అండ్ టివి మెకానిక్స్ ట్రేడ్ యూనియన్ సమావేశం జరిగింది ఇందులో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మె ల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ టివిలు సక్రమంగా పని చేయాలంటే మీ అవసరం ఎంతైనా ఉందని చెప్పారు టెక్నీషియన్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తాను ఎప్పుడూ ముందుంటానని చెప్పారు చంద్రన్న కానుక పథకంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని హితవు పలికారు. స్కిల్ డెవలప్మెంట్ క్రింద ట్రైనింగ్ కూడా ఇప్పించడం జరుగుతుందని చెప్పారు అందరికీ ఇళ్లు, ఇళ్ళ స్థలాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం స్టేట్ జాయింట్ సెక్రటరీ హరిక్రిష్ణ, జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ రెడ్డి, సిటి ప్రెసి డెంట్ జి.ఏ. సలీం, జిల్లా కార్యదర్శి బహుద్దీన్ మాట్లాడుతూ తమ అసోసియేషన్ స్థాపించి 5 సంవత్సరాలు అయిందని అప్పటి నుంచి ఎవరికీ ఏ సమస్య వచ్చినా ఆర్థికంగా చేశామని చెప్పారు. ఈ సమావేశంలో సిటి సెక్రటరీ మురళి, ట్రెజరర్ నాగ మునెయ్య తదితరులు పాల్గొన్నారు.









### పేదల కడుపు నింపడమే...

# 'అన్న' క్యాంటీన్ లక్ష్యం

### సొంత నిధులతో దాతల సహకారంతో ఉచిత భోజనం

### రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి



కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన 100 రోజులలోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించినట్లు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని అన్న క్యాంటీన్ ను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అన్న క్యాంటీన్లో పేద ప్రజలు పూటకు రూ.5 రూపాయల చొప్పున మూడు పూటలు రూ.15 రూపాయలు చెల్లిస్తే భోజనం కల్పిస్తారన్నారు. రాయచోటి టిడిపి నాయకులు, దాతల సహకారంతో రూ.15 రూపాయలు మేమే చెల్లించి ఉచితంగా భోజనం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. సంవత్సరం రోజుల పాటు నా సొంత నిధుల నుంచి టిడిపి నాయకులు, దాతల సహకారంతో ఉచితంగా పేద ప్రజలకు భోజనం ఇవ్వనున్నామని తెలిపారు.

రాయచోటి, మేజర్ న్యూస్: రూ. 5 రూపాయలకే కాదు ఉచితంగా పేద ప్రజలకు ఆహా.. అనిపించేలా అల్పాహారం, భోజనం అన్న క్యాంటీన్లో అందు బాటు లోకి రానుంది. రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్న క్యాంటీన్లో రూ.5 రూపాయలను సొంత నిధులతో దాతల సహకారంతో చెల్లించి పేద ప్రజలకు ఉచితంగా భోజనం కల్పించనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నార్థుల ఆకలి తీర్చేందుకు మానవతా దృక్పథంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ సోమవారం నుంచి పునఃప్రారంభం కానున్నది. రాయచోటి మున్సిపాలిటి పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను సోమవారం 7లో



(ఫైల్ ఫోటో)

## పర్యాటకులను కనువిందు చేస్తున్న గండికోట అందాలు



కడప ఐటిఐ సర్కిల్ మేజర్ న్యూస్: ప్రాచీన చరిత్ర కలిగిన గండికోట అందాలు పర్యాటకులను కనువిందు చేస్తున్నాయి. వైస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం మైలవరం మండలం పరిధిలో గండికోట వెలసి ఉంది. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గ్రాండ్ కెనాన్ అందాలకు మించిన ప్రకృతి సౌందర్యమైన దృశ్యాలు గండికోటలో దర్శనమిస్తున్నాయి. ఎంతో చరిత్ర కలిగిన గండికోటను ముఖ్యమంత్రులు, చరిత్రకారులు, కవులు కళాకారులు, సాహితీవేత్తలు ఇలా ఎంతో మంది సందర్శించారు. పురాతన చరిత్ర కలిగిన గండికోట కడప జిల్లాలో ఉండడం కడప జిల్లా ప్రజలు అదృష్టంగా భావిస్తున్నారు. ఇక్కడ సమీపంలోని మైలవరం జలాశయం పకృతి సహజ సిద్ధంగా ఏర్పడిన లోయ పర్యాటకుల 2లో

## ఒంటిమిట్ట ఏటీఎంలో చోరీ

### రూ. 36,19,400లు దొంగల ఖాతాలో జమ
### పోలీసులకు సవాల్ విసిరిన దుండగులు



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ మండల కేంద్రమైన ఒంటిమిట్ట ప్రధాన కూడలిలోని బస్టాండ్ వద్ద ఆదివారం తెల్ల వారుజామున 3:00గంటల నుంచి 4:00 గంటల సమయంలో గుర్తు తెలియని దుండగులు ఏటీఎం ద్వారాలు పగలగొట్టి సుమారుగా రూ.36,19,400ల ప్రజా ధనాన్ని కొల్లగొట్టడం జరిగింది. పోలీస్ స్టేషన్కు పిలిస్తే పలకెంత దూరంలో ఏటీఎం ఉండడం అందులో నుండి దుండగులు దొంగతనంగా లక్షల రూపాయల ప్రజా ధనాన్ని దొంగలించడంపై మండల ప్రజల్లో ఆశ్చర్యాన్ని, ఆందోళనను రేకెత్తిస్తోంది. 7లో



## పులివెందుల విజయా హోమ్‌లో భారీ చోరీ



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణ పరిధిలోని కడప రింగ్ రోడ్డుకు ఆనుకొని ఉన్నటువంటి విజయ హోమ్ నందు హెచ్.పీ గ్యాస్ అధినేత హరినాథరెడ్డి ఇంట్లో శనివారం రాత్రి భారీ దొంగతనం జరిగింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ దొంగతనం జరిగినట్లు సమాచారం ఇంటి యజమాని హరినాథ్ రెడ్డి బెంగళూరుకు వెళ్లడం వల్ల పక్కా ప్లాన్ తో దొంగలు ఈ దొంగతనానికి పాల్పడినట్లు పోలీసులు పేర్కొంటున్నారు. ఈ సంఘటనలో సుమారు 25 లక్షల విలువగల 320 గ్రాములు బంగారు, మూడు కేజీల వెండి, ఒక లక్షా నగదు రూపాయలు చోరీ అయినట్లు సమాచారం. సమాచారం తెలిసిన వెంటనే డిఎస్పి మురళి ఆధ్వర్యంలో పోలీసులు విచారణ చేపడుతున్నారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని విచారణ అనంతరం తెలుస్తాయని డిఎస్పి మురళి తెలిపారు.

## 116 మందు బాటిల్ తో పట్టుబడిన వ్యక్తికి రిమాండ్



యర్రగుంట్ల మేజర్‌న్యూస్: యర్రగుంట్ల రైల్వే స్టేషన్లో శనివారం రాత్రి 116 మద్యం బాటలతో వ్యక్తి అరెస్ట్. తాడిపత్రి పట్టణానికి చెందిన వ్యక్తి అక్రమ మార్గంలో డబ్బు సంపాదించాలని పాండిచ్చేరి రాష్ట్రానికి చెందిన 116 మద్యం బాటిళ్ళు అక్రమంగా పాండిచ్చేరి నుండి తాడిపత్రి పట్టణానికి తీసుకొని వెళ్లి ఎక్కువ ధరకు అమ్ముకోవాలని వెళుతుండగా పట్టణంలో అతనిని కనిపెట్టి అరెస్టు చేసి అతనిపై కేసు నమోదు చేసి, ఆదివారం కమలాపురం కోర్టు నందు హాజరుపరచగా గౌరవ జడ్జి ముద్దాయికి అక్టోబర్ నెల 7వ తారీకు వరకు రిమాండ్ విధించగా, కమలాపురం సబ్ జైలుకి తరలించడమైనది.


## తిరుమల లడ్డులో జంతువుల నూనే వాడటం చాలా బాధాకరం : దేరంగుల జగదీష్



యర్రగుంట్ల మేజర్‌న్యూస్: దేశంలోని హిందువులంతా అత్యంత పవిత్రవంతమైన క్షేత్రంగా మరియు కలియుగ ప్రత్యక్ష దైవంగా భావించే శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారికి నైవేద్యంగా అందించే తిరుమల లడ్డులో జంతువుల నూనెను వాడటం చాలా బాధాకరమని పేర్కొన్నారు. ఇందుకు కారణం అయినటువంటి వాళ్ళు ఎంతటి వారైనా సరే శిక్షించాలని పేర్కొన్నారు. ఇటీవల టీటీడీ బోర్డు లడ్డుకు ఉపయోగించే శాంపిల్స్ ని గుజరాత్ చెందిన నేషనల్ డెవలప్మెంట్ డైరీ బోర్డుకి పంపడం జరిగిందని, ఆ నివేదికలో తిరుమల లడ్డులో జంతువుల నూనె, చేప నూనెను అవశేషాలు ఉన్నాయని తేలిందని అన్నారు. కానీ ఇవేమీ చూడకుండా జమ్మలమడుగు వైసీపీ ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి కేవలం కూటమి ప్రభుత్వం 100 రోజుల్లో ఏం సాధించిందో చెప్పకుండా డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతున్నారని, ఈ వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం ఏం సాధించిందో తెలియజేయడాని కె మఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం ఊరు ఊరు వాడ వాడలా,గ్రామాలలో సభలు నిర్వహించి ప్రజలకు తెలియజేస్తున్నామని చెప్పారు. గత వైసిపి ప్రభుత్వం ఏ విధంగా వ్యవస్థలని దుర్వినియోగం చేసిందో పోలీసు వ్యవస్థను, రెవెన్యూ వ్యవస్థను చివరికి బడిని, గుడిని కూడా వదలలేదని పేర్కొన్నారు. కాబట్టి ఈ దుచర్యలకు పాల్పడిన వారు ఎంతటి వారినైనా సరే శిక్షించాలని పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధికి పలువురు ఆర్థికసాయం


**ఒంటెద్దు మల్లికార్జున రెడ్డి, రూ.50,000 ఒంటెద్దు చంద్రశేఖర్ రెడ్డి రూ.50,116 విరాళం**




పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణానికి చెందిన ఒంటెద్దు మల్లికార్జున రెడ్డి, రూ.50,000 విరాళం, పులి వెందుల పట్టణానికి చెందిన ఒంటెద్దు చంద్రశేఖర్ రెడ్డి రూ.50,116 విరాళం చెక్కును పులివెందుల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మారెడ్డి రవీం ద్రనాథ్ రెడ్డి బీటెక్ రవికి అందజేశారు. సహాయ కార్యక్రమాల్లో ప్రభు త్వానికి అండగా నిలుస్తూ విరాళం అందించిన వీరందరినీ బీటీ నాయుడు ఎమ్మెల్సీ, బీటెక్ రవి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకులను కనువిందు చేస్తున్న గండికోట అందాలు

(మొదటి పేజీ తరువాయి)



హృదయాలను కట్టిప దేస్తుంది. ఆంధ్రప్రదేశ్ నుంచి కాకుండా తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల నుంచి చిత్ర పరిశ్రమ సైతం ఇక్కడికి వచ్చి సన్నివేశాలను చిత్రీకరిం చిన రోజులు కూడా ఉన్నాయి. ఒకవైపు ప్రకృతి రమణీయత ఇరువైపులా పర్వత శ్రేణులు ఈ రెండింటికి మధ్య నదీ జలాలు పర్యాటకులను అలరిస్తున్నాయి. ఇటువంటి ప్రకృతి సహజ సిద్ధమైన అందాలు రాజులు నవాబుల కట్టడాలు నేటికీ పదిలంగా ఉండటంపై పర్యాటకులు ఆశ్చర్యాలకు గురవుతున్నారు.రాజులు పోయారు.. మంత్రులు సామంతులు కనుమనుగయ్యారు.. రాజ్యాధికారం అంతరించింది. అలనాటి రాజులు వారి ఆలనా పాలనా కోసం నిర్మించుకున్న కోటలు నేటికీ దర్శనమిస్తున్నాయి. ఈ కోవలోనే గండకోట నేటికీ పర్యాటకులను ఆస్వాదిస్తోంది. ఈ ఏడాది కూడా గండికోట వారసత్వ ఉత్సవాలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సిద్ధమవుతోంది. ఆ మేరకు ఈనెల 27వ తేదీన గండి కోట దినోత్సవ వేడుకలను నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది.

## ప్రతి పౌరుడు స్వచ్ఛతని తమ ప్రాథమిక బాధ్యతగా భావించాలి

**ఎస్బిఐ రీజినల్ మేనేజర్ శ్రీవాణి కిషోర్ కుమార్ రెడ్డి**




కడప, మేజర్‌న్యూస్: ప్రతి పౌరుడు స్వచ్ఛతని తమ ప్రాథమిక బాధ్యతగా భావించి తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎస్బిఐ రీజినల్ మేనేజర్ శ్రీవాణి కిషోర్ కుమార్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ నెల 17వ తేదీ నుండి ప్రారంభించిన స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా భారతీయ స్టేట్ బ్యాంక్ ఏర్పాటు చేసిన స్వచ్ఛతాహి కార్యక్రమంలో తాము పాలు పంచుకున్నామన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను అలవర్చుకోవాలని కోరారు. అలాగే ఈనెల 26 వ తేదీన స్టేట్ బ్యాంక్ వారు స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ పోటీలలో పాల్గొన్నవారు. తమకు దగ్గరలో ఉన్న ఎస్బిఐ బ్రాంచ్ లో వివరాలు ఇవ్వగలరని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కడప మున్సిపల్ కమిషనర్ వై ఓ నందన్, కె. రాకేష్ చందన్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జి జనార్ధన్ పాల్గొన్నారు. అనంతరం భారతీయ స్టేట్ బ్యాంకు కడప ప్రాంతీయ కార్యాలయము నేతృత్వంలోఆదివారం ఉదయం 6 గంటలకు, స్వచ్ఛ భారత్ చ్ఛ హిసేవ-2024"కార్యక్రమాన్ని పురస్కరించుకుని స్టేట్ బ్యాంకు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు కడప గాంధీ బొమ్మ వద్ద ర్యాలిని ప్రారంభించి, కడప పట్టణ ప్రధాన కూడలిలో, సెవెన్ రోడ్స్, ఎర్రముక్కపల్లి నుండి పయనించిన ర్యాలీ, గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణం వద్ద పారిశుద్ధ్య పనులతో ముగిసింది. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంకు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, స్టేట్ బ్యాంకు కస్టమర్లు (వినియోగదారులు), పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గున్నారు.

## సీతారాం ఏచూరి సంస్కరణ సభను జయప్రదం చేయండి

**కరపత్రాలు విడుదల చేసిన సిపిఎం**




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల పట్టణంలోని అంబేద్కర్ భవనం నందు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి సంస్కరణ సభ యొక్క కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోరుమామిళ్ల సిపిఎం మండల కార్యదర్శి భైరవ ప్రసాద్ మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి మహోన్నతమైన వ్యక్తి, ఉదార స్వభావం, పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన మహనీయుడు అని అన్నారు. చదువుకుంటూ రాజకీయాల్లోకి వచ్చిన ఆంధ్రప్రదేశ్ ముద్దుబిడ్డ, ఢిల్లీ నడిగడ్డ పైన ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షుడిగా ఎన్నికైన తెలుగు బిడ్డఅనీ ఇలాంటి మహోన్నతమైన వ్యక్తి మరణించడం తో ఆయన సంస్కరణ సభకు మేధావులు చిన్ననాటి స్నేహితులు ఆయనతో రాజకీయాల్లోకి వచ్చినటువంటి నాయకులు, జేఎన్‌యులో చదివిన విద్యార్థులు ప్రతి ఒక్కరు సంస్కరణ సభకు రావాలని, ఎంపీలు, రాజకీయ నాయకులు అందరూ హాజరు కావాలని వారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మనకేంద్ర కమిటీ సభ్యులు కర్నూలు ఎమ్మెల్యే కామ్రేడ్ గఫూర్ హాజరవుతున్నారన్నారు. మహోన్నత వ్యక్తి అయిన కామ్రేడ్ ఏచూరి సంస్కరణ సభకు మేధావులు, పట్టభద్రులు, డాక్టర్లు, ఇంజనీర్లు, రాజకీయ నాయకులు ప్రముఖులు రైతాంగము కార్మిక వర్గము ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పోరుమామిళ్ల మండల కమిటీ సభ్యురాలు షేక్ గౌసియాభేగం, బీబి, బొజ్జ చిన్నయ్య, రవి, ఓబులమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## దిగువ అబ్బవరంలో నీటి సమస్య పరిష్కరిస్తాం : మంత్రి మండిపల్లి



రాయచోటి, మేజర్ న్యూస్ : రాయచోటి మండలం, దిగువ అబ్బవరం గ్రామంలో నీటి సమస్య అధికంగా ఉందని ఆదివారం ఆ గ్రామానికి చెందిన పలువురు మహిళలు మంత్రి దృష్టికి తెచ్చారు. నీటి సమస్యపై వెంటనే స్పందించిన మంత్రి అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో మాట్లాడి దిగువ అబ్బవరం గ్రామంలో నీటి ఎద్దడి అధికంగా ఉందని ఈ సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించడం జరిగింది. దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## కూటమి వంద రోజుల పాలనకు నీరాజనం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఏపీలో కూటమి ప్రభుత్వం వందరోజుల పాలనకు ప్రజలు జేజేలు పలుకుతున్నారని టిడిపి నాయకులు నాగూర్ వలి (షో ఆప్ శీనా) హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు శాసన సభ్యులు షాజహాన్ బాషా సూచనలు మేరకు ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇందులో భాగంగా ఆదివారం14వ వార్డు పరిధిలో యన్.వి.ఆర్ వీధి,శేష్ మహల్ ఏరియాలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు కార్యక్రమాల గురించి వివరించి స్టిక్కర్లను అంటించారు.ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను పగడ్బందీగా అమలు చేస్తుందన్నారు. ఇచ్చిన హామీ మేరకు వృద్ధాప్య,వికలాంగ పెన్షన్లను రూ.4000,6000 వేలు పెంచడం,అన్న క్యాంటీన్లు ప్రారంభించడం, మెగా డీఎస్సీ నోటిఫికేషన్లను విడుదల చేయడం జరిగిందన్నారు.త్వరలోనే మిగిలిన సంక్షేమ పథకాలను అమలు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారన్నారు. ఎమ్మెల్యే జహ సహకారంతో 14వ వార్డులో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నా మన్నారు. నేడు పట్టణంలోని జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల నందు నిరుద్యోగుల కోసం ఎమ్మెల్యే షాజహాన్ భాష ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతోందని, నియోజకవర్గంలోని ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్,డిగ్రీ విద్యార్థులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చలపతి,ఖాదర్ బాషా, స్వామి, నారాయణ సచివాలయ ఉద్యోగులు,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నాస్కామ్'తో మిట్స్ కళాశాల అవగాహన ఒప్పందం



కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇన్స్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల), నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ (నాస్కామ్)తో అవగాహన ఒప్పందం (ఎంఓయు) కుదుర్చుకుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఈ సహకారం కళాశాల విద్యార్థులు అధ్యాపకులు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాల ద్వారా నైపుణ్యాన్ని పెంచడం లక్ష్యంగా ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన అన్నారు. నిరంతర, స్వీయ-వేగవంతమైన అభ్యాసాన్ని ప్రోత్సహించడానికి, పాల్గొనేవారు కొత్త,పరిశ్రమ-సంబంధిత నైపుణ్యాలను పొందేందుకు వీలుగా ఈఎమ్ఒయు రూపొందిం చబడిం దన్నారు. ఐటీ సాఫ్ట్‌వేర్ పరిశ్రమ అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల నైపుణ్యం సెట్‌లను మెరుగుపరచడానికి ఈ సహకారం అందించబడుతుందని భావిస్తున్నారు.ఈ సహకారం అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో ఉచిత డీప్ స్కిల్లింగ్ కోర్సులతో సహా స్వల్పకాలిక అవగాహన మరియు నైపుణ్య సామర్థ్య అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడానికి ఈ ఒప్పందం ఉపయోగ పడుతుందన్నారు. డేటా సైంటిస్ట్, బిజినెస్ ఇంటెలిజెన్స్ అనలిస్ట్,ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ అనలిస్ట్మెషిన్ లెర్నింగ్ ఇంజనీర్ వంటి కీలక మైన డిజిటల్ టెక్ పాత్రలలో తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నందున, నాస్కామ్ ధృవీకరణలు విద్యార్థులకు విలువైనవిగా ఉంటాయని ఆయన అన్నారు.

## బిజెపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రూపేష్ రెడ్డి



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఓబులవారిపల్లి మండలం చిన్నం పల్లి గ్రామపంచాయతీలో బిజెపి నాయకులు ముక్కా రూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వం కార్యక్రమం బిజెపి సభ్యత్వాల నమోదు కార్యక్రమం నిర్వహించారు భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని ప్రపంచ దేశాలతో పోటీపడుతూ భారతదేశం అన్ని రంగాలలో ముందుకు వెళుతుందని సమర్థవంతమైన మోడీ పాలన దేశ సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని రూపేష్ రెడ్డి అన్నారు రానున్న రోజుల్లో భారతదేశం అన్ని రంగాలలోనూ బలమైన శక్తిగా ఆవిర్భవించాలంటే ప్రపంచ మేధావి ప్రధాని నరేంద్ర మోడీ పాలనాదక్షిత ఎంతైనా అవసరం ఉన్నారు ఈ కార్యక్రమంలో కేశవరాజు దసరపు సత్యం రాజు మహేందర్ రాజు శ్రీదేవి సుమంత్ రెడ్డి ఈశ్వర్ భాష పాల్గొన్నారు.

## నేడు రామాపురం మండలంలో మంత్రి పర్యటన

రామాపురం మేజర్ న్యూస్ : రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నేడు సోమవారంమధ్యాహ్నం 1:00 గంటలకు మహావిష్ణు దేవాలయం గుడి నూతన రోడ్డు ప్రారంభోత్సవం, అనంతరం చిట్లూరు గ్రామంలో త్రాగునీటి బోరును ప్రారంభించి మధ్యాహ్నం 2బి00 గంటలకు గువ్వల చెరువు నందు "ఇది మంచి ప్రభుత్వం"ప్రజా దర్బార్ కార్య క్రమంలో పాల్గొనడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమాల కు జిల్లాలోని వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు.

## కోడూరుకు తాసిల్దార్‌ను నియమించరా





రైల్వేకోడూరు మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం సిపిఐ కార్యాలయంలో ఏఐటియుసి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం(బికెఎంయు) అన్న మయ్య జిల్లా అధ్యక్షులు రాధా కృష్ణ, మణి విలేకరుల సమా వేశం ఏర్పాటు వారు మాట్లాడతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు గడిచిన ఇంతవరకు రైల్వే కోడూరు నియోజకవర్గంలో పర్మి నెంట్ రెవిన్యూ తహసీల్దారులను నియమించడంలో పూర్తిగా విఫలమైందని ఏఐటీ యూసీ జిల్లా అధ్యక్షులు తుమ్మల రాధాకృష్ణ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికెఎంయు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పందు గోలమణి అన్నారు, కూటమి అధికారం లోకి వచ్చిన తర్వాత ఎక్కువ శాతం నోరు లేని అమాయక గిరిజనల భూములు ఆక్రమణకు గురి అయ్యాయని గిరినజలకు, దళితులకు అన్నగారిన వర్గాల వారికి న్యాయం జరిగేంత వరకు ఉద్యమాలు ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికెఎంయు కోడూరు మండల కార్యదర్శి మొగిలి వినయ్, పెనగలూరు మండల నాయకులు జయరామయ్య పాల్గొన్నారు.

## గోపిదిన్నెలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



తంబల్లపల్లి, మేజర్ న్యూస్ తంబళ్లపల్లి మండలం గోపిదిన్నె గ్రామంలో ఆదివారం కూటమి నాయకులు 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు.గ్రామ కమిటీ అధ్యక్షుడు రమణా రెడ్డి ఆధ్వర్యంలో కూటమి నాయ కులు, అధికారులు, నాయకులు కలసి ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనలో చేసిన పనులు, అమలు చేసిన పథకాలను వివరించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఉన్నతాధికారులు, టీడీపీ ఇంచార్జి జయచంద్ర రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కూటమి ప్రభుత్వ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతో టీడీపీ ఇంచార్జి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి తంబళ్ల పల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జగదీష్, వీరాంజనేయులు,వెంకట రెడ్డి, ఎంఆర్పీఎస్ భాస్కర్, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారోత్సవం



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా గాజుల భాస్కర్ ప్రమాణం చేశారు.ఆదివారం జిల్లా కేంద్రమైన రాయచోటి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అట్టహాసంగా జరిగిన ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి స్టేట్ మీడియా అధికార ప్రతినిధి ఎన్.తులసి రెడ్డి,మాజీ జిల్లా అధ్యక్షులు అల్లా బకాష్,మదనపల్లి నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ స్వాతంత్ర అనంతరం భారతదేశాన్ని సుదీర్ఘకాలం పాలించి దేశ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ చేసిన కృషి అమోఘమన్నారు. ఈ కార్యక్రమంలో రామసముద్రం మండల అధ్యక్షుడు ఖాదర్ బాషా,సీనియర్ నాయకురాలు మీనా కుమారి,మండల మహిళా ప్రెసిడెంట్ ఈశ్వరమ్మ,మదనపల్లి జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అలీ,నాగరాజ,సోమశేఖర్ శరత్ కుమార్ రెడ్డి,మహమ్మద్ రఫీ,మహబూబ్ ఫీర్,సమీర్,సయ్యద్,సోను పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం



సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కనుములోపల్లె గ్రామ సమీపాన శ్రీశ్రీశ్రీ మందగిరి శనీశ్వర స్వామి గుడి దేవస్థానం వద్ద జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో 'స్వచ్ఛత హి సేవా 2024' నినాదంతో స్వభావ స్వచ్ఛత – సంస్కార స్వచ్ఛత కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం దేవస్థానం పరిసర ప్రాంతాలలో చెత్తను తొలగించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు పెద్దపల్లి గ్రామ సర్పంచ్ ప్రతినిధి తూర్ర ప్రతాప్ నాయుడు ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నరసింహారెడ్డి , బొడ్డే వెంకటరమణ నాయుడు, రెడ్డయ్య నాయుడు, సుబ్బయ్య నాయుడు, నరసింహ నాయుడు, వెంకట్రామయ్య,నరేష్ నాయుడు,శ్రీకాంత్,శీను, జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా గణేష్ కుమార్ ఏఈఈ పీ దేవేందర్ టీఓ, కలయన్, మాన్ సింగ్ పాల్గొన్నారు.

## అభివృద్ధికి రెక్కలు తొడిగిన కూటమి ప్రభుత్వం

### మండల టిడిపి అధ్యక్షులు భానుగోపాల్ రాజు



వీరబల్లి, మేజర్ న్యూస్ సంక్షేమం అందించి అభివృద్ధికి రెక్కలు తొడిగిన ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వము అని వీరబల్లి మండల టిడిపి అధ్యక్షులు ఎం.బాను గోపాల్ రాజు పేర్కొన్నారు. మండలంలోని గురప్ప గారి పల్లి గ్రామంలో ఆదివారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రం అందించడంతోపాటు వారి ఇళ్లకు స్టిక్కర్లు అతికించడం జరిగింది. ఈ ప్రభుత్వం వంద రోజుల్లో చేపట్టిన సంక్షేమం అభివృద్ధి గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఇకపై కూడా ప్రజల ఆకాంక్షలకు, అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని చంద్రబాబు గారు హామీ ఇస్తున్నారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సురేంద్ర రెడ్డి, అమరేశ్వర రాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు రెడ్డి,వీరమృత నాయుడు, రాయుడు, జనమేజైడు, రామకృష్ణం రాజు, నాగయ్యనాయుడు, బాలరాజు, సుగ్రీవరాజు, జైచంద్రరాజు, వెంకట రమణ, చలపతి, తిమ్మయ్య, తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు చందు, నరసింహ,సన్నీ రెడ్డి,వీరనగయ్య, వినయ్, లినానిలి , శశాంక్ రాయల్, సాయి పాల్గొన్నారు.

## కృష్ణ నగర్‌లోని ఓ ఇంటిలో భారీ చోరీ

రాజంపేట మేజర్ న్యూస్ రాజంపేట పట్టణం కృష్ణా నగర్ వీధిలో ప్రభుత్వ ఉపాధ్యాయు రాలు ఇంద్రావతి ఇంట్లో ఆదివారం తెల్లవారుజామున దొంగతనం జరిగింది. బాధితురాలు కథనం మేరకు ఇల్లు డూప్లెక్స్ కావడంతో, మిద్దిపై భాగంలో ఉన్న బెడ్రూంలో అందరూ నిద్రించారని, కింద ఇంట్లో దొంగతనం జరిగిందని, తెల్లవారుజామున 6 గంటలకు గుర్తించారని తెలిపారు. తన భర్త చిత్తూరు జిల్లాలో డిగ్రీ కాలేజ్‌లో లెక్చరర్‌గా పని చేస్తున్నాడని, బాధితురాలు వాపోయింది. బాధితురాలు సమాచారం మేరకు 20 తులాల బంగారు, రెండు నుంచి మూడు లక్షల మేర నగదు దొంగతనం జరిగింది. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సమాజసేవకు నిలువెత్తు నిదర్శనం

# బ్రహ్మశ్రీ డాక్టర్ అప్పినపల్లి

### ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందించే గుణం

### ఆయన సేవలకు వరించిన అనేక అవార్డులు, పురస్కారాలు



మదనపల్లె, మేజర్ న్యూస్ : సమాజ సేవ, మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణానికి చెందిన బ్రహ్మశ్రీ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి. అనునిత్యం సమాజ హితం కోసం పరితప్పిస్తూ నేనున్నానంటూ అభయహస్తం అందించి, సమాజంలో చెరగని ముద్రను వేసుకున్నాడు. మానవసేవయే మాధవ సేవ అనే సంకల్పంతో విభిన్న రంగాలలో సమాజ సేవకు శ్రీకారం చుట్టాడు. సంసార సాగరాన్ని ఇదుతూనే, వృత్తి ధర్మాన్ని కొనసాగిస్తూ, మరోవైపు సేవా కార్యక్రమాలకు ఎక్కడ విఘాతం రాకుండా, విరామం లేకుండా ముందుకు సాగుతున్నాడు. తనను తలిచే వారికి తలలో నాలుకగా తానున్నానంటూ అండగా నిలబడి ఆదుకోవడం తన వంతు బాధ్యతగా నిర్వహిస్తున్నాడు అప్పినపల్లి. ఎంతటి దూరమైనా మోయలేని బరువైన ఒక్కడే, ఒక్కడైన ముందుకు రాకున్నా, వెను తిరగక, వెన్ను చూపక ముందుకు సాగుతూ ప్రజల మన్ననలు అందుకోవడం అయన వంతుగా మారింది. తొలుత తమ జాతి స్వప్రయోజనాల కోసం తమ జాతిబిడ్డలు రాణించేలా నైపుణ్య పంతులుగా తీర్చిదిద్దడం కోసం ఆలోచించాడు, అడుగులు వేశాడు. జాతి అభ్యున్నతి కోసం బరువు బాధ్యతలను ఇప్పటికీ తన భుజస్కందాలపై మోస్తున్నాడు. రోజురోజుకు బాధ్యతల బరువు భారం మోయలేనంతగా పెరిగిన, బరువులో భాగస్వాములు కావడానికి ఎవ్వరూ అండగా లేకున్నా, ముందుకు రాకున్నా, తన ప్రయాణాన్ని బాధ్యతలను విస్మరించకుండా ముందడుగు వేస్తున్నాడు ఆయనే బ్రాహ్మశ్రీ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి. అదే క్రమంలో అందత్వం ప్రజలకు శాపం కాకూడదన్న సంకల్పం ఆయన గుండెను కదిలించింది. మదనపల్లె లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించి వేలాది మందికి కంటి వెలుగులై మదనపల్లెలో చరిత్రను తిరగ రాశాడు. ఆయన మొదలుపెట్టిన ప్రయత్నం ప్రహసనంగా మారి మరెందరికో కంటి వెలుగులు అందించే రాచబాటలు వేశారు. ఆయన చేపట్టిన తొలి ప్రయత్నంలోనే లయన్స్ డిస్ట్రిక్టులో మదనపల్లిని ప్రథమ స్థానంలో నిలిపి సమాజ హితం కోసం సేవలు అందించాలను కొనేవారికీ మార్గదర్శిగా సరికొత్త నిర్వచనం అందించారు. అదేవిధంగా పాడి రైతాంగానికి వెన్నెముకై పాడి పశువుల ఆరోగ్యానికి భగీరథ ప్రయత్నం చేపట్టి పశుసంపద సంరక్షణకు శ్రీకారం చుట్టాడు. పశు సంవర్ధక శాఖ సహకారం తీసుకుని, పశువైద్యులతో కలిసి అనేక శిబిరాలు నిర్వహించి పశువుల ఆరోగ్యానికి పెద్దపీట వేయడమే కాకుండ ఉచితంగా పశువులకు కావాల్సిన మందులను అందించి పాడి రైతులకు అండగా నిలిచాడు. పర్యావరణ పరిరక్షణ పచ్చదనం పెంపొందించడం ద్వారానే సాధ్యమని తలంచి ఈ ఏడాది వర్షాకాలంలో నియో జకవర్గంలోని వివిధ ప్రాంతాలలో లక్ష ఆయిల్ సీడ్ బాల్స్ వేయించారు. గ్రామీణ శివారు ప్రాంతాలు, వ్యవసాయ బంజరు భూములు, అటవీ ప్రాంతాల్లో వీటిని విరివిగా వినియోగించారు. ప్రకృతి వైపరీత్యాల నివారణకు, వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యాన్ని నియంత్రించడానికి పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని విద్యార్థి యువతతో కలిసి చేపట్టేందుకు సమాయాత్తం అవుతున్నారు. గతంలోనూ ఈయన చేపట్టిన సేవా కార్యక్రమాలకు కొదవ లేదు. ప్రపంచాన్ని కుదిపేసిన కోవిడ్ మహమ్మారి విలయతాండవం చేసిన విపత్కర పరిస్థితుల్లో పేదలకు అండగా నిలవడంలో అగ్ర భాగాన నిలిచారు. ఇందులో భాగంగా పేద కుటుంబాలకు నిత్యవసర సరుకులను క్రమం తప్పకుండా అందించడం, కూరగాయలు వితరణ చేయటం, కోవిడ్ మహమ్మారి ప్రభావం చూపినన్ని రోజులు ప్రతిరోజు క్రమం తప్పకుండా అన్నదాన కార్యక్రమం కొనసాగించడం ద్వారా మానవసేవకు మాధవుడై మానవత్వాన్ని చాటి చెప్పాడు. గ్రామీణ పేద విద్యార్థులను చదువుల్లో ప్రోత్సహించడానికి విద్యా సంవత్సరంలో వారికి కావాల్సిన విద్యాసామాగ్రిని సమకూర్చి అంద జేయడం అనవాయితీగా కొన సాగిస్తున్నారు. వారిలో దాగి వున్న క్రీడా ప్రతిభను వెలికి తీసేలా క్రీడల పోటీలు ఏర్పాటు చేస్తూ, నగదు ప్రోత్సాహక బహుమతులతో వెన్నుతట్టి ప్రోత్సహించడం జరుగు తోంది. పేద అనాథ పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలన్న సదుద్దేశం తో అన్నదాన వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మరోవైపు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగస్వాములమవుతూ ఆలయాలకు కావా ల్సిన వనరులను చేకూర్చడం ప్రసాద వితరణ, అన్నప్రసాద పంపిణీ కార్యక్రమాలు ఏర్పాటు చేసి భక్తులు ప్రజల్లో ఆధ్యాత్మిక భక్తిభావాలను పెంపొందించడం ఆయన ప్రత్యేకత. ప్రజాసేవ కార్యక్రమాలకు పునరంకి తమవుతున్న డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని పలువురు కోరుతున్నారు.

## దీపావళి నుంచి మూడు సిలిండర్లు

### మహిళలకు త్వరలోఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





రాయచోటి, మేజర్ న్యూస్ : పేదల సంక్షేమమే తమ కర్తవ్యంగా అర్హులందరికీ పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతుందని అందులో భాగంగానే దీపావళి నుంచి మూడు సిలిండర్లు పంపిణీ చేయడం జరుగుతుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయచోటి మండల పరిధిలోని సిబ్యాల గ్రామంలో "ఇది మంచి ప్రభుత్వం" ప్రజా దర్బార్ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గతంలో ఎవరు చేయని విధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులలో వివిధ సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల నుంచి ఇది మంచి ప్రభుత్వం అని ఒక గుర్తింపు తీసుకురావడం జరిగిందన్నారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించి త్వరలో విధి విధానాలు రూపొందించి త్వరలో కల్పించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజలు ఎవరు ఆకలితో పస్తులు ఉండకూడదనే ముఖ్య ఉద్దేశంతో అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. దీంతో ప్రతి పేదవాడు మూడు పూటలా భోజనం చేసి సుఖ సంతోషాలతో జీవిస్తారన్నారు. డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసేందుకు వారికి ఐదు నుంచి పది లక్షల వరకు రుణాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మన ప్రాంతంలో వర్షపాతం తక్కువ పడడంతో నీటిమట్టం తగ్గిపోయి ఎన్ని బోర్లు వేసినా నీరు పడడం లేదన్నారు. దీంతో గ్రామాలలో నీటి సమస్య తీర్చేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరుగు తుందన్నారు. ఇకనుంచి నీటి సమస్య రాకుండా రాబోయే ఐదు సంవత్సరాలలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అర్హులందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా రాయచోటి నియోజకవర్గం లోని ఆరు మండలాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయడం జరుగు తుందన్నారు. మన ప్రాంతంలో వివిధ ఫ్యాక్టరీలు పరిశ్రమలు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు రైతుల కోరిక మేరకు అవసరమైన ప్రాంతాలలో సబ్ స్టేషన్ లు ఏర్పాటు చేసి రైతుల కరెంటు సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి రెక్కలు తొడిగిన కూటమి ప్రభుత్వం

### ఇది మంచి ప్రభుత్వ" కరపత్రం విడుదల చేసిన శాసనసభ్యులు నల్లారి




పీలేరు మేజర్ న్యూస్ అన్నమయ్యజిల్లా పీలేరు సంక్షోభం లోను సంక్షేమం, అభివృద్ధిని అందించి, ప్రజా సమస్యలే పరమావధిగా వందరోజులు పాలన పూర్తి చేసుకున్న కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు మేరకు అంచెల వారీగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్లే కిషోర్ కుమార్ రెడ్డి తోపాటు అధికారులు, కూటమి సభ్యులు, మహిళలు,"ఇదిమంచి ప్రభుత్వం" పేరుతో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు, అవ్వ తాతలకు పెన్షన్ 4000 వేలు అందించడం, దివ్యాంగు లకు 6000 ఇవ్వడం, నిరుద్యోగ యువతకు మెగా డీఎస్సీ పై సంతకం చేయడం, అనుకోకుండా వచ్చిన వరదలు విజయవాడలో ముంచెత్తడంతో చంద్రబాబు నాయుడు ఆప్తుడుల నిలిచి సహాయ సహకారాలు అందించి విజయం సాధించారని బాధితులను గట్టున వేశాడని కొనియాడారు. తీవ్ర విపత్కర పరిస్థితుల నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో సఫలీకృతమయ్యారని మునిగిన ఇంటికి 25,000వేలు తక్షణ సహాయం అందించి వరద బాధితులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆపద్బాంధవుడులా నిలిచారని కొనియాడారు. నెల నెలా ఒకటవ తేదీన ఉద్యోగులకు వేతనాలు జమ చేయడం, అమ్మలాగా లక్షల మందికి అన్నా క్యాంటీన్ ద్వారా ఆకలి తీర్చడం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం, దౌర్జన్యాలు అరాచకాలకు నిలువరించి శాంతి భద్రతల పరిరక్షణ, గంజాయి రహిత సమాజ స్థాపన, భూ ఆక్రమణలకు అడ్డుకట్ట వేసి శాంతి భద్రతల పరిరక్షణకు గట్టి చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. అనవసరంగా, ఎప్పుడు లేనివిదంగా నాపై, మా కార్యకర్తలపై, అక్రమ కేసులు నమోదు చేశారని దీని మీద చట్టపరంగా చర్యలు ఉంటాయని అన్నారు. పీలేరు నియోజకవర్గ పరిధిలో ఉన్నతాధికారులు ప్రజా సమస్యలపై దృష్టి ఉంచి, శాంతి భద్రతలను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేనశ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు అనుబంధ సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## లడ్డులో కల్తీకి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### పోతుగుంట రమేష్ నాయుడు



రాజంపేట, మేజర్ న్యూస్ నేడు రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం ఏడుకొండలవాడ వెంకటరమణ శ్రీనివాసుని ప్రసాదంలో ఉపయోగించే మెయిల్ లో కల్తీ జరిగిందని సాక్షాత్తు ముఖ్యమంత్రి ప్రకటించడం ఇది గత కొన్ని సంవత్సరాలుగా జరిగిందని చెప్పడం చాలా బాధాకరమైన విషయం కల్తీకి పాల్పడిన వ్యక్తులను దానికి సహకరించిన నాయకులను సమగ్ర విచారణ జరిపించి కఠినంగా శిక్షించాలని బిజెపి డిమాండ్ చేస్తుంది ఒక లడ్డులోనే కాదు నిత్య అన్న ప్రసాదంలో నాణ్యత లోపించడం శ్రీవారి ఈ సమర్పించే నైవేద్యాల్లో జరిగినట్టు కూడా వార్తలొస్తున్నాయి వీటన్నిటి పైన సమగ్ర విచారణ జరపాలని బిజెపి డిమాండ్ చేస్తుంది. బహిరంగ మార్కెట్లో ఒక కేజీ నెయ్యి 800 నుంచి ?1000 అమ్ముతున్నప్పుడు 320 రూపాయలకు కోట్ చేసిన కంపెనీకి ఎలా టెండర్ ఇస్తారని ఆ రేటుకు నాణ్యమైన నెయ్యి ఎలా సరఫరా జరుగుతుందో అధికారులకు తెలియదా దీని వెనక పెద్ద కుట్ర ఉందని ఆ కుట్రను చేదించాలని బిజెపి డిమాండ్ చేస్తుంది. గతంలో పనిచేసినటువంటి ధర్మారెడ్డి గారి పైన చైర్మన్ సుబ్బారెడ్డి పైన కరుణాకర్ రెడ్డి గారి పైన వైయస్ జగన్ ప్రభుత్వం పైన పూర్తిగా సమగ్ర విచారణ జరిపించి దోషుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే రాబోవు రోజుల్లో ఇటువంటి జరక్కుండా పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలని భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా చూసే బాధ్యత టిటిడి పాలకమండలి రాష్ట్ర ప్రభుత్వామ్యాన్ని గతంలో ఎన్ని సంవత్సరాల నుంచి ఏ కంపెనీ నుంచి ఏ నై ఎంత నెయ్యి వాడారు ఇప్పటివరకు ఇప్పుడు తీసుకున్న చర్యలు ఏమిటి వీటన్నిటి పైన కూడా ఈవో ప్రజల ముందుకు వచ్చి పూర్తి వివరాలు వెల్లడించాలని ప్రజల మనోభావాలు భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా చూసే వ్యవహారం కూడా టిటిడి తీసుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుకోగల ఆదినారాయణ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి వివి రమణ బిజెపి మండల ఉపాధ్యక్షులు డాక్టర్ రేణు ప్రసాద్ రాజు బిజెపి నాయకులు రమణారెడ్డి పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం - ప్రజల ప్రభుత్వం

### అసాంఘిక కార్యకలాపాలకు తావుండదు - నియోజకవర్గ అభివృద్దే ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి లక్ష్యం

### 100 రోజుల ఎన్డీఏ పరిపాలన అద్భుతం - కడప పార్లమెంట్ టీడీపీ బీసీ కార్యదర్శి ఇరగనబోయిన హరికృష్ణ యాదవ్..

వల్లూరు, మేజర్‌న్యూస్:ప్రజలకు మంచి చేయాలన్నదే చంద్రబాబు నాయుడు లక్ష్యం కమలాపురం నియోజకవర్గంలో అభివృద్ధి ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డితోనే సాధ్యంని కడప పార్లమెంట్ టిడిపి బీసీ కార్యదర్శి ఇరగనబోయిన హరికృష్ణ యాదవ్ అన్నారు, ఆదివారం విలేకరుల సమావేశంలో హరికృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జగన్ రెడ్డి పాలన ప్రజలపై మోసాలే కాకుండా దేవునికి కూడా అపస్మృతిమైన పనులు చేయడం దుర్మార్గమని అన్నారు, వైసీపీ పాలనలో జరిగిన అన్యాయాలు మోసాలకు ప్రజలు విసిగిపోయి జగన్ రెడ్డి పాలన ఇక మాకు వద్దు అని రాష్ట్రమంతా ప్రజలు ఏకతాటిపై వచ్చి వైసీపీని ఓడించి, ఎన్డీఏ కూటమి మాకు కావాలని, రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రమంతా బాగుంటుందని అత్యధిక మెజార్టీతో ఎన్డీఏ కూటమిని గెలిపించుకోవడం జరిగిందన్నారు, ఇది మంచి ప్రభుత్వం, ప్రజల ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నది చంద్రబాబు నాయుడు, కమలాపురం శాసనసభ్యుడిగా పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి నియోజకవర్గంలో ప్రజలకు కష్టమొస్తే తన కష్టంగా భావిస్తాడు మన ఎమ్మెల్యే అన్నారు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ తండ్రికి తగ్గ కొడుకుగా నియోజకవర్గం లోని ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ ప్రజలకు ప్రతి పని చేసి పెడుతూ ప్రజల మన్నలను పొందుతున్నారన్నారు, 100 రోజుల ఎన్డీఏ కూటమి అద్భుతం ప్రజల అభివృద్ధి లక్ష్యంగా మన ఎమ్మెల్యే అన్నరూ, మన రాష్ట్రంలో రాష్ట్రంలో కొలువుదీరిన తిరుమల వెంకన్న స్వామి గుడిలోని గత ప్రభుత్వం వైసిపి మోసాలకు



పాల్పడి, అవినీతికి అండగా నైతిక పనులు చేయడం దుర్మార్గమన్నారు, తిరుమల లడ్డులో నెయ్యి కల్తీలో భాగస్వాములైన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలని కోరారు, లడ్డులో నెయ్యికి బదులు జంతువుల కొవ్వును సరఫరా చేశామని ఆరోపణలు ఉన్నాయంటే గత ప్రభుత్వం కావాలనే తిరుమల లడ్డును అపవిత్రం చేసే కుట్ర చేశారని అన్నారు, ఇలాంటి వారిపై ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# టీటీడీ లడ్డు తయారీ నెయ్యిలో కల్తీ జరిగిందన్నది వాస్తవమే: ఎమ్మెల్యే ఆది



జమ్మలమడుగు రూరల్, మేజర్ న్యూస్: జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు తయారీ విభాగంలో నెయ్యి తయారీలో కల్తీ జరిగిందన్నది వాస్తవమని తెలియజేశారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం, అవకతవకలు చాలా ఎక్కువగా జరిగాయని ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నిటి పైన విచారణ జరిపి నిజ నిర్ధారణలో తెలియజేస్తారని తెలియజేశారు. చలం తిరుమల తిరుపతి దేవస్థానం ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమని. భక్తులే యొక్క నమ్మకాన్ని ఈ విధంగా కల్తీ నెయ్యి వ్యాపారంతో చేయడం చాలా దారుణం అని తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు వీటిపై సమగ్ర విచారణ జరిపి ఇప్పటినుండి అయినా తిరుమల తిరుపతి దేవ స్థానం లడ్డు తయారీలో నెయ్యి వాడక తయారీ పరీక్ష ల్యాబ్‌ను ఏర్పాటుచేసి లడ్డు తయారీకి పంపించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసినటు వంటి సమావేశంలో తెలియజేశారు.

# రైతు బజార్ తెరిచే ఆదేశాలపై హర్షం



వేంపల్లె, మేజర్‌న్యూస్: రైతు బజార్ తెరిచేందుకు జెసి ఆదేశాలపై బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ప్రైవేటు స్థలంలో ఉన్న కూరగాయల మార్కెట్ ను తీసివేసి రైతు బజార్ లోకి మార్చాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదితి సింగ్ ఆదేశాలు జారీచేశారు. అయితే ర్కెతు బజార్ ప్రారంభానికి నోచుకోవడం లేదని గతనెల 18 తేదీన బిజెపి నాయకులు రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను జెసి విచారించి ఈనెల 20న రైతు బజార్ ను త్వరితగతిన తెరిచేందుకు ఆదేశాలిచ్చారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ అన్నారు. వీటిని అధికారులు వినియోగంలోకి తేవాలని ఆయన కోరారు. బిజెపి నాయకులు రామచంద్రారెడ్డి, లక్ష్మిరెడ్డి, దొంతు సుమన్, సునీల్, దశరథ, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# బేల్దారి రామంజి దహన సంస్కారాలకు దాతల సహాయం



పులివెందుల, మేజర్‌న్యూస్ : బేల్దారి రామాంజి అనారోగ్య కారణంగా. మరణించినందున అతని దహన సంస్కారాలకు కూడా డబ్బులు లేనందున కొంతమంది దాతలుపులివెందుల మేస్త్రి సరితాల ఫక్రుద్దీన్ పులివెందుల నూర్ భాషా సంఘం అధ్యక్షుడు తరపున శేఖర్ మేస్త్రి రూ. 3000 ఆర్థిక సాయం చేశారు. మరి కొంతమంది మల్లికార్జున్ రెడ్డి రూ. 3000, సన్న వెలివేషన్ రూ .2500, టైల్స్ శివారెడ్డి రూ. 2000, శివ మరదలు రూ. 500, రమణారెడ్డి రూ.1000, మేస్త్రి నాగేంద్ర. రూ. 1000, నారాయణస్వామి రూ.1000, చెన్నకేశవరెడ్డి రూ. 1000, శంకర్ రెడ్డి, రూ. 2000, శ్రీను రూ. 200, షేక్షఆటో డ్రైవర్ రూ. 100, బాబు విలేకరి రూ. 500 దాతలు కలిసి సహాయ సహకారాలు అందించారు.

# స్వర్ణాంధ్ర దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు...!

కడప, మేజర్‌న్యూస్: స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్-2047 లక్ష్య సాధన కోసం.. ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఆదివారం ఒక ప్రకటన ద్వారా జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్రఏ2047 దార్శనికపత్రం అనేది ఆర్థికాభివృద్ధి, సామాజికాభివృద్ధి. వాతావరణ సుస్థిరతలపైన దృష్టి సారిస్తూ 2047 నాటికి భారత దేశానికి ఒక స్థూలవృద్ధి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌ను రూపాంతరం చెందించడానికి కావాల్సిన కార్యాచరణ ప్రణాళికను నిర్దేశిస్తుంది. 1వ తేదీ నవంబరు 2024న ఈ విజన్ ఏ2047 పత్రాన్ని ఆవిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిందని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు స్వర్ణ కడప దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. జిల్లాలోని కీలక రంగాలపైన దృష్టి సారించి జిల్లా అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలని కోరుతున్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా రానున్న ఐదు సంవత్సరాలలో జిల్లాను అభివృద్ధి చేసే విధంగా ఆయా శాఖలు ఈ నెల 30వ తేదీలోగా మండల విజన్ ప్రణాళికలు, అక్టోబర్ 15 వతేది లోగా జిల్లా విజన్ ప్రణాళికలు రూపొందిస్తున్నారు. దీనికి ప్రజల సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు.

# ఖాసింపీరా కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



ఖాజీపేట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన ఖాజీపేటలోని పుల్లూరు పంచాయతీ పరిధిలోని సర్వం ఖాన్ పేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ వీర విధేయుడు. దివంగత. తప్ప కాసింపీర మృతి చెందడం వల్ల ఆయన కుటుంబాన్ని ఆదివారం రోజున మైదుకూరు శాసనసభ సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఖాసింపీరా కుటుంబాన్ని పరామర్శించి. వారికి అన్ని విధాల అండగా నిలబడతానని. ధైర్యంగా ఉండాలని. మైదుకూరు శాసనసభ సభ్యులు పుట్ట.సుధాకర్ యాదవ్ ఆయన కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# సంక్షేమ పాలనకు చిరునామా టిడిపి ప్రభుత్వ పాలన

### ఇది మా మంచి ప్రభుత్వం కార్యక్రమంలో బీటెక్ రవి



తొండూరు, మేజర్‌న్యూస్ : అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు లాంటివని ఇది మా మంచి ప్రభుత్వమని పులివెందుల టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా ఈ 100 రోజుల పాలనలో తీసుకున్న నిర్ణ యాలు, సాధించిన విజయాలను లి"ఇది మంచి ప్రభుత్వం"లి కార్యక్రమం గురించి పులి వెందుల నియోజకవర్గం తొండూరు మండలంలోని ఇది మంచి ప్రభుత్వం గ్రామ సభలో మల్లెల గ్రామ ప్రజలకు పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, శాసనమండలి సభ్యులు బిటి నాయుడు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లితొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# పరిటాల శ్రీరామ్ పుట్టిన రోజు వేడుకలు



వ్ర లి వె ం దుల అర్బన్, మేజర్ న్యూస్: పరి టాల శ్రీరామ్ పుట్టిన రోజు సందర్భంగా తొండూరు ఎ ేణు ఆధ్వర్యంలో పులివెందుల అం కాలమ్మ గుడి దేవస్థానం పూజలు నిర్వహించి వీర నారాయణ స్వామి అంధుల ఆశ్రయంలో ముం దుగా కేకు కటింగ్ చెసి పంచారు. పరిటాల శ్రీరామ్ నిండు నురేళ్ళు ఆయు, ఆరోగ్యరాలతో ఉండాలని మంచి ఉన్నతమైన పదవులు పొందాలని తెలియ జేసీ భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శరత్ ,రవి, మల్లేష్, మాబాషా ,ఇమ్రాన్, శుభహన్, మొదలగు అభిమానులు ఆశ్రయం నిర్వాహకులు అనిమెల రామ మోహన్ పాల్గొన్నారు.

# అపురూప సన్నివేశాలు జ్ఞాపకాలుగా నిలుస్తాయి

## పూర్వ విద్యార్థుల కలయిక మరువలేనివి




పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : అపురూప సన్నివేశాలు జ్ఞాపకాలు పూర్వ విద్యార్థుల కలయికలు మరువలేని తీపి గుర్తులుగా నిలుస్తాయని 1984–85 సంవత్సరాల విద్యార్థుల కలయికలు పేర్కొన్నారు. వాటిలో భాగంగా ఆదివారం పులివెందుల మండలంలోని నల్లపురెడ్డి పల్లె గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1984–85విద్యార్థుల కలయిక అపూర్వంగా సాగింది. ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోఅప్పటి పూర్వ విద్యార్థులు అందరూ కలుసుకొని సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పుష్ప నాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, అమ్మక పల్లె బాలుడు లు మాట్లాడుతూ చాలా సంవత్సరాలు పాఠశాలలో చదివిన విద్యార్థులు అందరం కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి అపురూపమైన సమావేశాలు ఏర్పాటు చేసుకొని అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోచదివిన ఎంతోమంది విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలను అధిరోహించి ఉద్యోగాలు , రాజకీయ నాయకులుగా, వ్యాపారవేత్తలుగా, ఉన్నత స్థానాలలో ఉండి వివాహాలు చేసుకుని పిల్ల, పాపలతో సంతోషంగా ఉండడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇటువంటి అపూర్వ కలయికలను పాఠశాలలో చదివిన అప్పటి విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఏర్పాటు చేసుకొని అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటే ఆ ఆనందమే వేరని వారన్నారు. ఈ కార్యక్రమంలో అప్పటి పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకంగా కెమిస్ట్రీ లేబరేటరీ గదినిర్మాణ పనులు





పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పీఎం శ్రీ నిధుల కింద దాదాపు 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న కెమిస్ట్రీ లేబరేటరీ గది నిర్మాణ పనులు నాసిరకంగా జరుగుతున్నాయి. గది నిర్మానానికి ఉపయోగిస్తున్న మెటీరియల్ అంతా నాసిరకంగా ఉన్నది. దాదాపు పది రోజుల నుండి ఈ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. పిల్లర్ల కు ఎరుపు మరియు తెలుపు దువ్వ ఇసుక కలిపి వాడడం జరుగుతుంది. పిల్లర్లు ఏర్పాటు చేసి కనీసం వారం అయినా కాలేదు అప్పుడే పెచ్చులు ఊడుతున్నాయి. పిల్లర్లకు ఇంతవరకు నీటితో క్యూరింగ్ చేయలేదని, అలాగే సంబంధిత అధికారుల ముందే నాసిరకం మెటీరియల్ ఉపయోగిస్తూ ఉండడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గది నిర్మాణానికి నాణ్యమైన మెటీరియల్ ను ఉపయోగించేటట్లు చేస్తారో లేదో వేచి చూద్దాం...

# సెప్టెంబర్ 27 పర్యాటక ఉత్సవాలకు ముస్తాబవబోతున్న గండికోట




జమ్మలమడుగు రూరల్, మెజర్‌న్యూస్: సెప్టెంబర్ 27 ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని గండికోట ఉత్సవాలు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జారీ చేసింది. గండికోట ఉత్సవ ఏర్పాట్లను స్వయంగా కలెక్టర్ లోకేటి శివశంకర్ పర్యవేక్షించబోతున్నారు గండికోట ఉత్సవాల పర్యవేక్షణ కార్యక్రమం జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి భూపేష్ రెడ్డి ఉత్సవాలను ఘన విజయంగా పూర్తి చేయాలని కృషిచేస్తున్నారు. ప్రపంచ పర్యాటక ప్రసిద్ధి చెందినటువంటి గండికోటను వరల్డ్ హెరిటేజ్ సైట్ గ్రాండ్ కెన్యాన్ ఆఫ్ ఇండియాగా గుర్తించటం చాలా సంతోషమని పర్యటకులు తెలియజేశారు. రాబోయే రోజుల్లో గండికోటకు మరింత అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తెలియజేశారు. ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో రాజుల యొక్క పరిపాలన వ్యవస్థకు గండికోట సింబాలిజంగా ఉందని పర్యాటకులు తెలియజేశారు.

# నేడు మండల అభివృద్ధి ప్రణాళిక పై సమీక్ష

రాజుపాళెం, మేజర్‌న్యూస్: అన్ని శాఖల ద్వారా అభివృద్ధి ప్రణాళికను తయారు చేసేందుకు సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు మండల పరిషత్ సభా భవనంలో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బి. షాకీర్ అలీ ఖాన్ తెలిపారు. స్వర్ణాంధ్ర– 2047 లో భాగంగా మండల విజన్ ప్లాన్ ను తయారు చేయడం జరుగుతుందన్నారుమండల ప్రత్యేక అధికారి జిల్లా లేబర్ అధికారి డి.శ్రీకాంత్ నాయక్ ఆధ్వర్యంలో ఈ సమీక్ష సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి తప్పకుండా మండల స్థాయి అధికారులు, గ్రామ రెవెన్యూ పంచాయతి కార్యదర్శులు తప్పక హాజరు కావాలని తెలిపారు.

# తల్లి మరణం తట్టుకోలేక కూతురు గుండెపోటుతో మృతి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల పట్టణం గిరి నగర్ గ్రామానికి చెందిన కందుల నీలమ్మ నాలుగు రోజుల క్రిందట మరణించింది ఈ మరణాన్ని జీర్ణించుకోలేక కూతురు కందుల మేరమ్మ ఈరోజు గుండెపోటుతో మృతి చెందింది ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు బంధుమిత్రులు గ్రామ ప్రజలు శోకసముద్రంలో మునిగిపోయారు పలువురు కుటుంబ సభ్యులను ఓదార్చుడం జరిగింది ఈ విషయమై కుటుంబ సభ్యులు కన్నీరు మున్నే విలపించడం జరిగింది గిరి నగర్ గ్రామంలో ఇంత బాధాకరం జరగడం చాలా బాధాకరమని కాలనీవాసులంతా కూడా బాధ వ్యక్తం చేశారు కావున ప్రభుత్వం వెంటనే స్పందించి తగు న్యాయం చేయగలరని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# పొలతల క్షేత్రంలో స్వచ్ఛత భారత్ కార్యక్రమం

పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: పెండ్లిమర్రి మండలం గంగన పల్లి పంచాయతీ పోలతల క్షేత్రము నందు ఆదివారం కార్యనిర్వహణ అధికారి కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో దేవస్థానం పరిధిలో స్వచ్ఛత భారత్ కార్యక్రమం చేపట్టడం జరిగింది శ్రీ పుట్టాంజనేయ స్వామి దేవస్థానం చుట్టూ ఆవరనము యందు శుభ్రం చేయించారు ఈ కార్యక్రమంలో సింగపూర్ రాజారెడ్డి అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సుందరయ్య కాలనీకి ఇంటి పట్టాలు డోర్ నెంబర్లు పక్క బిల్డింగులు ఏర్పాటు చేయాలి



గోపవరం. మేజర్‌న్యూస్: బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని సుందర య్యా కాలనీ దాదాపు 25 సంవత్సరాల పైబడి అవుతున్న ఇప్పటికీ ఇంటి పట్టాలు ఇంటికి డోర్ నెంబర్లు పక్క బిల్డింగులు రాకపోవడం దారుణమని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ బద్వేల్ పట్టణ కార్యదర్శి కే శీను అన్నారు ఆదివారం సుందరయ్య కాలనీలో శాఖ మహాసభ ఈ మోక్షమా అధ్యక్షతన మహాసభ నిర్వహించడం జరిగింది ఈ మహాసభకు సిపిఎం బద్వేల్ పట్టణ కార్యదర్శి కే శీను హాజరై మహాసభను ఉద్దేశించి మాట్లాడుతూ.... బద్వేల్ మున్సిపాలిటీ పరిధి లోని సుందరయ్య కాలనీ ఏర్పడి 25 సంవత్సరాలు పైబడి అవుతున్న ఇప్పటి వరకు ఇంటికి డోర్ నెంబర్లు ఇంటి పట్టాలు పక్క గృహాలు రాకపోవడం చాలా దారుణం అన్నారు సుందరయ్య కాలనీలో దాదాపు2000. కుటుంబాలు నివాసం ఏర్పరచుకొని అక్కడ జీవిస్తున్నారు అయితే ప్రభుత్వం మారినప్పుడల్లా అధికా రులు ఆగ మేఘాల మీద వచ్చి సర్వే చేసి పోతున్నారు తప్ప వారి సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారన్నారు ఎన్డీఏ కూటమి తో అధికా రంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీలో అయినా అధికారులు స్పందించి సుందర య్యా కాలనీలో వెరిఫికేషన్ చేసి డోర్ నెంబర్లు లేనటువంటి ఇంటికి డోర్ నెంబర్ వేయాలని అలాగే సంసారం ఉన్న ప్రతి ఇంటికి ఇంటి పట్టాలు ఇవ్వాలని అలాగే పక్క గృహాలు మంజూరు చేయాలని వారు కోరారు లేని పక్షంలో అక్కడున్నట ువంటి పేద ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ముడియం చిన్ని ఎస్ కే ఆదిల్ పీసీ కొండయ్య మోక్షమ్మ రామలక్ష్మమ్మ సుబ్బమ్మ దేవి గంప సుబ్బరా యుడు ద్రాక్ష సుబ్బరాయుడు చంద్ర బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం తాత్కాలిక రద్దు !

## జిల్లా కలెక్టర్, శివశంకర్ లోతేటి

కడప, మేజర్‌న్యూస్:సోమవారం జరగాల్సిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని (గ్రీవెన్సు) తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల్లో సాధించిన విజయాలు, ప్రగతిని జిల్లా ప్రజలకు తెలియచేజేసేందుకు "ఇది మంచి ప్రభుత్వం", అలాగే స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ –2047 కార్యక్రమాల్లో భాగంగా జిల్లా అంతటా గ్రామ సభలు నిర్వహిస్తున్న సందర్భంగా ఈ నెల 23న (సోమవారం) జరగాల్సిన ప్రజల నుండి వినతులను స్వీకరించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని తాత్కాలిక రద్దు చేశామన్నారు. జిల్లా అధికారులు, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడివోలు, పంచాయతీ సెక్రెటరీలు, ఇతర అధికారులు "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కావున జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని విజ్ఞప్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, ఆ ప్రకటనలో తెలిపారు.

# ములకలచెరువు మండలంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

ములకలచెరువు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు బురకాయల కోట, నాయని చెరువుపల్లిలో ఆదివారం కూటమి ప్రభుత్వం నేతలు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అతికిస్తూ నూరు రోజులు పాలనపై ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మహమ్మద్ ఆజాద్, నాయిని చెరువు పల్లి రెడ్డప్ప,ముత్తుకూరు మౌలా, బీజేపీ బిజెపి నాయకుడు గోపాల్ రెడ్డి, ఎన్. మౌలా, రామకృష్ణ మారాజు, మురళీధర్ రావు, రెడ్డి భాష, చాచావలి, ఖలీల్, పంచర్ మూల, రిజ్వాన్ తదితరులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల కడుపు నింపడమే 'అన్న' క్యాంటీన్ల లక్ష్యం

రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించనున్నారు. అందుకు మున్సిపల్ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

**ఆహారం ఇలా...**

అన్నార్తుల ఆకలి దప్పికలు తీర్చేందుకు మానవతా దృక్పథంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లో భోజనం ఇలా ఉంటుంది. మూడు పూటల భోజనం సదుపాయం కల్పించనున్నారు. సోమవారం ఉదయం టిఫిన్లో ఇడ్లీ అందులో చట్నీ లేదా పొడి లేదా సాంబారు, లేదా పూరి కూర్మా మధ్యాహ్నం వైట్ రైస్ అందులోకి కూర పప్పు, సాంబారు, పెరుగు, పచ్చడి రాత్రికి వైట్ రైస్ అందులోకి కూర పప్పు, సాంబారు, పెరుగు, పచ్చడి పెట్టనున్నారు. అదే విధంగా మంగళ వారం ఉదయం టిఫిన్ ఇడ్లీ అందులో చట్నీ లేదా పొడి లేదా సాంబారు, లేదా ఉప్మా అందులో చట్నీ లేదా పొడి లేదా సాంబారు, మిక్చర్, మధ్యాహ్నం వైట్ రైస్ అందులోకి కూర పప్పు, సాంబారు, పెరుగు, పచ్చడి రాత్రికి వైట్ రైస్ అందులోకి కూర పప్పు, సాంబారు, పెరుగు, పచ్చడి ఇవ్వనున్నారు. బుధవారం ఉదయం టిఫిన్లో ఇడ్లీ అందులో చట్నీ లేదా పొడి లేదా సాంబారు, లేదా పొంగల్ అందులో చట్నీ లేదా పొడి లేదా సాంబారు, మిక్చర్, మధ్యాహ్నం వైట్ రైస్ అందులోకి కూర పప్పు, సాంబారు పెరుగు, పచ్చడి రాత్రికి వైట్ రైస్ అందులోకి కూర పప్పు, సాంబారు,

**(మొదటి పేజీ తరువాయి)**

పెరుగు, పచ్చడి ఇవ్వనున్నారు. గురువారం ఉదయం టిఫిన్లో ఇడ్లీ అందులో చట్నీ లేదా పొడి లేదా సాంబారు, లేదా పూరి కూర్మా మధ్యాహ్నం వైట్ రైస్ అందులోకి కూర పప్పు, సాంబారు, పెరుగు, పచ్చడి రాత్రికి వైట్ రైస్ అందులోకి కూర పప్పు, సాంబారు, పెరుగు, పచ్చడి ఇవ్వనున్నారు. శుక్రవారం ఉదయం టిఫిన్లో ఇడ్లీ అందులో చట్నీ లేదా పొడి లేదా సాంబారు, లేదా ఉప్మా అందులో చట్నీ లేదా పొడి లేదా సాంబారు, మిక్చర్, మధ్యాహ్నం వైట్ రైస్ అందులోకి కూర పప్పు, సాంబారు, పెరుగు, పచ్చడి రాత్రికి వైట్ రైస్ అందులోకి కూర పప్పు, సాంబరు, పెరుగు పచ్చడి ఇవ్వనున్నారు. శనివారం ఉదయం టిఫిన్లో ఇడ్లీ అందులో చట్నీ లేదా పొడి లేదా సాంబార్, లేదా పొంగల్ అందులో చట్నీ లేదా పొడి లేదా సాంబారు, మిక్చర్, మధ్యాహ్నం వైట్ రైస్ అందులోకి కూర పప్పు, సాంబారు, పెరుగు, పచ్చడి రాత్రికి వైట్ రైస్ అందులోకి కూర పప్పు, సాంబారు, పెరుగు, పచ్చడి ఇవ్వనున్నారు. ఆదివారం నాడు అన్నా క్యాంటీన్ కు సెలవు ఉంటుంది. ప్రతి రోజు టిఫిన్ ఉదయం 7.30 గంటల నుంచి 10 గంటల వరకు, మధ్యాహ్నం భోజనం 12.30 గంటల నుంచి 3 గంటల వరకు , రాత్రి భోజనం 7.30 గంటల నుంచి 9 గంటల వరకు అందివ్వనున్నారు. ఉదయం టిఫిన్లో 3 ఇడ్లీలు, ఉప్మా, పొంగల్ 250 గ్రాములు, చట్నీ, పొడి 15 గ్రాములు, సాంబారు 150గ్రాములు, మిక్చర్ 25 గ్రాములు, మధ్యాహ్నం వైట్ రైస్ 400 గ్రాములు, కూర 100 గ్రాములు, పెరుగు 75 గ్రాములు, పచ్చడి 15 గ్రాములు, పప్పు, సాంబారు 120 గ్రాములు కూటమి ప్రభుత్వం ఇవ్వనున్నారు.

**ఎందరికో ఉపయుక్తం..!**


అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోపే పేద, మధ్యతరగతి ప్రజల ఆకలి బాధలు తీర్చేందుకు నూతన ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న అన్న క్యాంటీన్ల వల్ల ఎందరికో ఉపయుక్తం కలిగింది. ప్రస్తుతం బయట టిఫిన్ చేయాలంటే కనీసం రూ. 20 నుంచి రూ. 40లు వెచ్చించాల్సిన పరిస్థితి. అలాగే భోజనం చేయాలంటే రూ. 80 నుంచి రూ. 120 వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఈ క్రమంలో ఎన్నో వేలమంది అన్నార్తులు, పేద ప్రజలు, వివిధ వర్గాల వారు గత 5 సంవత్సరాల ఉంచి ఈ అన్న క్యాంటీన్ల పునఃప్రారంభం కోసం ఎదురు చూస్తున్నారు. గత ప్రభుత్వం కక్ష్య పూరితంగా పేదలకు అన్నం పెడుతున్న ఈ అన్నా క్యాంటీన్లను రద్దు చేయటంతో ఎంతోమంది ఆకలితో అలమటించిపోయారు. ఓ వైపు చేతిలో పనుల్లేక, జేబులో చిల్లి గవ్వలేక. తినడానికి తిండి లేక నానా అవస్థలు పడ్డారు. ఈ నేపథ్యంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మళ్లీ అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయడంతో సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పేదల కడుపు నింపడమే 'అన్న' క్యాంటీన్ల లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి)**

బ్యాంకు సిబ్బంది నుంచి అందిన సమాచారం మేరకు ఈ దుండగులు శనివారం అర్ధరాత్రి కడప పట్టణంలోని ద్వారకా నగర్ సమీపంలో ఉన్న ఏటీఎంలో సుమారుగా 600000 లక్షల రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొట్టి పట్టణంలోని వేరే ప్రాంతంలో ఉన్న ఏటీఎం ను తెరువగా అందులో డబ్బులు లేవని తెలియడంతో ఆదివారం తెల్లవారుజామున ఒంటిమిట్ట ఏటీఎం దగ్గరికి వెళ్లి సాంకేతిక పరిజ్ఞానంతో ఏటీఎం ద్వారాలు తెరచి అందులో ఉన్న లక్షల రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొట్టి వారి ఖాతాలోకి జమ చేసుకొని పారిపోవడం జరిగింది. బ్యాంకు మేనేజర్ ను వివరణ కోరగా 39 లక్షల రూపాయలు ఏటీఎంలో భద్రపరచడం జరిగిందని ఇందులో ఉన్నదనాన్ని వినియోగదారులు తమ అవసర నిమిత్తం ఏటీఎం కార్డు ద్వారా పైకాన్ని తీసుకోగా మిగిలిన ధనమంతా అపహరణకు గురైందని తెలియజేశాడు. క్షేత్ర స్థాయి నుంచి తమకు సమాచారం అందగానే సంఘటన స్థలానికి చేరుకొని తమ పై అధికారులకు, పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగిందని తెలపడం జరిగింది. తక్షణమే వారు అక్కడికి చేరుకొని ఏ విధంగా ఏటీఎంలోని డబ్బు దొంగతనానికి గురైందో అన్న కోణంలో పరిశీలించి అన్వేషణ చేయడం జరిగింది. మొత్తం పైన దొంగతనం జరిగిన సంఘటన పరిశీలిస్తే దుండగులు ఏ రాష్ట్రానికి, ప్రాంతానికి చెందినవారు అర్థం కావడం లేదు. ఏటీఎంలో డబ్బు అపహరణకు గురి కావడం ఇదే మొదటిసారి. పలు పలు రకాలుగా స్థానికులు చర్చించుకుంటున్నారు. పట్టుకోండి చూద్దాం అన్నట్టుగా ఆ దుండగులు పోలీసులకు గట్టి సవాల్ విసిరారని చెప్పాలి. ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణంరాజు నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, స్థానిక పోలీసులు, వేలిముద్ర పరిశోధన పోలీసులు అక్కడికి చేరుకొని పకడ్బందీగా తనిఖీ చేయడం జరిగింది. గతంలో కూడా ఒంటిమిట్ట ప్రధాన కేంద్రంలో దుకాణాలలో పలు పలు రకాలుగా దొంగతనాలు జరిగి లక్షల్లో ధనం దుండగుల ఖాతాలో కలిసింది. స్థానిక పోలీసులు మాత్రం సంఘటన జరిగినప్పుడు నామమాత్రంగా పరిశీలనలు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పి ఒక్క కేసు కూడా చేదించకుండా పరారీలో ఉన్న దొంగలను పట్టుకోకుండా నిర్లక్ష్య బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని స్థానిక ప్రజలు అంటున్నారు. ఎప్పుడు వినని చూడని విధంగా అత్యంత పకడ్బందీగా ఉండే ఏటీఎంలో ప్రజాదనము అపహరణకు గురైతే ఇక బ్యాంకుల మాటే మిటని దుండగులు బ్యాంకులలో కూడా దొంగతనాలకు పాల్పడరని గ్యారెంటీ ఉందా? అంటూ ఒకరినొకరు చర్చించుకుంటు న్నారు. జరిగే పరిస్థితులను చూస్తే తమ ధనానికి, విలువైన వస్తువుల రక్షణకు జవాబు దారి ఎవరిని ఎక్కడ దాచుకోవాలని చర్చించుకుం టున్నారు. అనంతరం స్థానిక పోలీసులు బ్యాంకు సిబ్బంది నుండి వెలువడిన వివరాల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఎవరు అపరాదులో ఏ ప్రాంతానికి ఏ రాష్ట్రానికి చెందినవారు అన్న విషయాలు పోలీసు వారి దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

## వంద రోజుల పాలనకు వందమార్కులు



బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : ఏపీలో కూటమి వందరోజుల పాలనకు రాష్ట్ర ప్రజలు వంద మార్కులు వేశారని తంబళ్లపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా ఆదివారం బి.కొత్తకోట మండలంలో మండల అధ్యక్షులు నారాయణస్వామి రెడ్డి,రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్,బంగారు వెంకటరమణ,ఏఎంసీ చైర్మన్ శ్రీనాథ్ రెడ్డి,కుడుం శ్రీనివాసులు రాజంపేట తెలుగు యువత ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి ఈశ్వరప్ప,మండల ప్రధాన కార్యదర్శి కుమార్,తెలుగు యువత అంజి,కన్వీనర్ ప్రకాష్ మరియు పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్ల వైకాపా అరాచక పాలన నుండి ప్రజలకు విముక్తి కల్పించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజెపితో కలిసి పోరాటం చేశారని,తద్వారా కూటమికి ప్రజలు చారిత్రాత్మక విజయం అందించారన్నారు. ఐటీ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి సారించారని, తగినన్ని నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారన్నారు. అనంతరం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం యొక్క స్టిక్కర్లను ప్రతి ఇంటికి అతికించి ప్రజలకు అవగాహన కల్పించారు.

## ఓబులవారిపల్లెలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఓబులవారిపల్లి మండల కేంద్రం నందు ప్రభుత్వం ఏర్పడే 100 రోజులు పూర్తయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఓబులవారిపల్లి తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు పున్నాటి వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించి గోడ స్టిక్కర్లను అంటించి ప్రజా సమస్యలను తెలుసుకోవడం తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఓబులవారిపల్లె మండలాధ్యక్షుడు వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థికంగా ఎన్నో సవాళ్లు ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రజలు అందరికీ ప్రభుత్వ పథకాలను లబ్ధిని చేకూర్చడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందన్నారు ఇది ప్రజల ప్రభుత్వం అనే ప్రజలందరికీ న్యాయం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు నేడు వంద రోజుల పండుగను ప్రజల మధ్య జరుపుకుంటున్నామన్నారు గత ప్రభుత్వంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొన్న ప్రజలు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సుఖ సంతోషాలతో జీవనం సాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ భారతి వీఆర్వో హరిబాబు తెలుగుదేశం కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అన్నమాచార్య యూనివర్సిటీకి ప్రముఖ సినీ నటుడు ప్రదీప్

రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ అన్నమాచార్య యూనివర్సిటీ నందు ఈ సంవత్సరం చేరిన విద్యార్థిని విద్యర్థులకు వ్యక్తిత్వ వికాసం మీద రెండు రోజులపాటు సదస్సును నిర్వహించడానికి ప్రముఖ సినిమా నటుడు మరియు వ్యక్తిత్వ వికాస నిపునుడు అయినటువంటి శ్రీ %ఖఎ% ప్రదీప్ గారు రాజంపేట అన్నమాచార్య యూనివర్సిటీకి సోమవారం వస్తున్నట్లు యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ చొప్పా గంగిరెడ్డి గారు తెలియజేసారు.

## మంత్రి రామానాయుడు మదనపల్లి పర్యటనను జయప్రదం చేయండి

### - టిడిపి శ్రేణులకు శ్రీరామ్ చినబాబు పిలుపు



మదనపల్లె,మేజర్ న్యూస్ : రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు హంద్రీ-నీవా కాలువ పరిశీలనలో భాగంగా సోమవారం మదనపల్లికి విచ్చేయ నున్నారని, కావున మంత్రి పర్యటనను తెలుగుదేశం పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం నీరుగట్టువారి పల్లెలోని తన స్వగృహం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మంత్రి పర్యటన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ రాయలసీమ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హంద్రీ-నీవా స్థితిగతులు పరిశీలించాలని మంత్రి రామా నాయుడుని ఆదేశించారన్నారు. ఇందులో భాగంగా కర్నూలు జిల్లా డోన్ నుండి ఆయన కాలువను పరిశీలిస్తూ ఆదివారం రాత్రి హార్సిలీహిల్స్ నందు బస చేసి సోమవారం ఉదయం 8 గంటలకు కురబలకోట మండలం దొమ్మన్నబావి వద్ద హంద్రీనీవా కాలువ పరిశీలన, 9-10 గంటల మధ్యలో మదనపల్లి చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పరిశీలన ఉంటుందన్నారు. సమావేశంలో జిల్లా పార్లమెంట్ జనరల్ సెక్రటరీ దొరస్వామి నాయుడు,రాటకొండ సోమశేఖర్,రేగడి ప్రసాద్ కుమార్,మహబూబ్ ఖాన్,మోడెం నాగరాజు,బండి అమర, శ్రీరాములు, హొటల్ శంకర,రెడ్డి ప్రసాద్, మల్లికార్జున, అమ్మినేని కృష్ణమ నాయుడు, సంద్ర రెడ్డప్ప నాయుడు, పసుపులేటి వరప్రసాద్,పోలశెట్టి వెంకటరమణ, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమానాస్పద రీతిలో యువకుడు మృతి

### - హత్య చేశారని కుటుంబ సభ్యుల ఆరోపణ



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : మదనపల్లె పట్టణంలో ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు మాత్రం హత్య చేశారని ఆరోపించారు. మదనపల్లె తాలూకా పోలీసుల కథనం మేరకు వివరాలు. నిమ్మనపల్లె మండలం లోని రాచవేటివారి పల్లె పంచాయతీ,ఆచార్లపల్లెకు చెందిన వెంకటేష్,సుజాత దంపతుల కుమారుడు కప్పల జయపాల్ (27)కు తల్లి రెండు రోజుల క్రితం రూ.10వేలు చేతికిచ్చి మదనపల్లెలోని కమ్మి వ్యాపారికి ఇచ్చి ఉన్న అప్పు చెల్లించి రావాలని చెప్పింది. డబ్బు తీసుకుని మదనపల్లె చేరుకున్న జయపాల్ కొందరు యువకులతో కలిసి బసినికొండలోని ముంబై టు చెన్నై జాతీయ రహదారి వద్దకు వెళ్లాడు. అక్కడ వారి మధ్య ఏమి జరిగిందో ఏమో నిమ్మనపల్లె రోడ్డు సర్కిల్ లోని ఓ వ్యవసాయ బావిలో అనుమానాస్పదంగా మృతి చెంది శవమై కనిపించాడు. ఆదివారం మృతదేహం నీళ్లలో తేలడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న మృతుని కుటుంబీకులు ఘటన స్థలం వద్దకు చేరుకొని బోరున విలపించారు. జయపాల్ ను ఎవరో కొట్టి చంపి బావిలో పడేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని ఆరోపించారు. కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ బోధనాస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా హత్యా,ఆత్మహత్య అన్నది తేలాల్సి ఉంది.

## ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు




ఒంటిమిట్ట. మేజర్ న్యూస్ ఆకేపాటి ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఒంటిమిట్ట జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం వెంకటేశ్వర అరవింద్ కంటి వైద్యశాల తిరుపతి, మధురై శాఖ వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి. అమర్నాథ్ రెడ్డి ఆహ్వానితులై శిబిరాన్ని ప్రారంభించాడు. ముందుగా ఆయనకు మండల వైసీపీ నాయకులు పూల బొకేలతో ఆహ్వానం పలికారు .మండలానికి చెందిన ప్రజలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి సద్వినియోగం చేసుకున్నారు. ఈ శిబిరంలో కంటి వైద్యులు ప్రజలకు నేత్ర సంబంధంగా చికిత్స నిర్వహించి నాణ్యమైన మందులు పంపిణీ చేయడం జరిగింది. వైద్య చికిత్సలకు హాజరైన ప్రజలకు శాసనసభ్యులు భోజన సదుపాయము ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక వైసీపీ నాయకులతో ఎంపీటీసీ ,జడ్పిటిసి, సర్పంచులతో, కార్యకర్తలతో శాసనసభ్యులు సమావేశమై రాజకీయ పరిస్థితులపై సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు ఇరగం రెడ్డి. సుబ్బారెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, లంక. రామిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి ఘనంగా బోనాలు



లక్కిరెడ్డిపల్లె మేజర్ న్యూస్ లక్కిరెడ్డిపల్లి మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ తల్లికి ఆదివారం బోనాలు ఘనంగా నిర్వహించారు అనంతపురం, చౌటపల్లి కొత్తపల్లి ఏనుగులవాళ్ళపల్లి హరిజనవాడ గుడ్లవారిపల్లి గ్రామ ప్రజలు ఆదివారం అమ్మవారికి అత్యంత వైభవంగా బోనాలు నిర్వహించారు అమ్మవారిని ప్రత్యేక అలంకారం నిర్వహించి ఘనంగా పూజలు నిర్వహించారు ఆలయ కార్య నిర్వహణ అధికారి మారుతి ప్రసాద్ చైర్మన్ మురికిలాటి రెడ్డయ్యలు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి బోనాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో డిజిటల్ ఇండస్ట్రియల్ మార్నిటింగ్ కమిటీ నెంబర్ రాజశేఖర్ నరసింహ రాజు పూజారులు చెల్లు గంగరాజు ఆదిమూలం రామచంద్ర రెడ్డి శేఖర్ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై తప్పిన ఘోర రోడ్డు ప్రమాదం



రాజంపేట. మేజర్ న్యూస్ రాజంపేట రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై ఘోర రోడ్డు ప్రమాదం తప్పింది. పట్టణంలోకి వెళుతున్న అటో అడం రావడంతో రాయచోటి వైపు వెళు తున్న కారు ఆటోను తప్పించబోయి ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై ఉన్న పుట్ పాత్ పైకి ఎక్కి సేఫ్టీ వాల్ ను డీ కింది. దీంతో సేఫ్టీ వాల్ కొంత బాగం దెబ్బతింది,ప్రమాదం జరిగిన సమయంలో బ్రిడ్జి కింద ఎవరు లేక పోవడంతో ఎలాంటి ప్రమాదం జరగ లేదు. అలాగే కారు ఫుట్ పాత్ పైనే నిలిచి పోయింది. లేకుంటే పెద్ద ప్రమాదం జరిగేది.

## లక్కిరెడ్డిపల్లె మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తా



లక్కిరెడ్డిపల్లె మేజర్ న్యూస్ లక్కిరెడ్డిపల్లి మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తారని రాష్ట్ర యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం బి ఎర్రగుడి పంచాయతీలోని కాపల్లి బిఏ నాగిరెడ్డిపల్లి గ్రామాలలో సుడిగాలి పర్యటన చేసి ప్రజల సమస్యలపై ఆరాదీశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి మండలానికి ప్రత్యేక నిధులు కేటాయించి మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు పాలెం గొల్లపల్లి బీరగుడి చెంచలపల్లి గ్రామాలకు రోడ్లు ఏర్పాటు చేస్తారని త్రాగునీరు సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు చేపడతామన్నారు ప్రజలు సమస్యలు తమ దృష్టికి తేవాలని ఆయన అన్నారు ఏడాది మండలంలో కరువు నెలకొన్నదని కరువు ప్రత్యేక చర్యలు చేపట్టి రైతులకు న్యాయం చేస్తామన్నారు అనంతరం వెంకటరమణ కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఏపీ మాజీ చైర్మన్ ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి మండల యువ నాయకుడు మాజీ ఎంపీటీసీ యనమల మదనమోహన్ షేక్ ఆరిఫ్ వెంకటరమణ జెకె రెడ్డి దళిత వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే అరవ శ్రీధర్

### ఘనస్వాగతం పలికిన, గ్రామ ప్రజలు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు







చిట్వేలిమండలం కే కందుల వారి పల్లి జడ్పీహెచ్ హై స్కూల్ నందు ప్రభుత్వం ఏర్పడే 100 రోజులు పూర్తయిన శుభ సందర్భంగా, ఇది మంచి ప్రభుత్వం రెండవ రోజు కార్యక్రమం నిర్వహించిన లిరైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ శ్రీ ముక్కారూపానంద రెడ్డి గారు, వారి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి గారు,రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ గారు,లి అనంతరం ముక్కా రూపానంద రెడ్డి గారు కే కందులు వారి పల్లి గ్రామాన్ని దత్తతు తీసుకుంటానని మాట ఇవ్వడం జరిగింది. ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి గారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థికంగా ఎన్నో సవాళ్లు, ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రజలు అందరికీ ప్రభుత్వ పథకాలను లబ్ధిని చేకూర్చడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందన్నారు, ఇది ప్రజల ప్రభుత్వం అనే ప్రజలందరికీ న్యాయం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు నేడు వంద రోజుల పండుగను ప్రజల మధ్య జరుపుకుంటున్నామన్నారు, గత ప్రభుత్వంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొన్న ప్రజలు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సుఖ సంతోషాలతో జీవనం గడుపుతున్నారు, ప్రభువును ఇచ్చిన హామీలే కాకుండా సాధ్యం కానీ ఇవి కూడా అమలు చేస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ: గతంలో ఉద్యోగాలు లేక ఎంతోమంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నా పరిస్థితులు ఉన్నాయని నేడు రాష్ట్ర ప్రభుత్వ మెగా డిఎస్సి ద్వారా 16,437 టీచర్ పోస్టులు పారదర్శకంగా భర్తీ చేసి మీరు జోక్ సమస్యలు నివారించేందుకు చర్యలు చేపడుతుందని, రాబోయే రోజులు అందరికి ఉపాధి అవకాశాలు కలుగుతాయి అన్నారు. లిఈ కార్యక్రమంలోలి పలు శాఖ అధికారులు, పలు గ్రామ ప్రజలు, ఎన్డీఏ కూటమి నాయకులు, మహిళా కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పంచాయతీ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం

### కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి



మదనపల్లె,మేజర్ న్యూస్ : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను అర్హులందరికీ వర్తింపజేస్తామని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి పేర్కొన్నారు.ఆదివారం పంచాయతీ పరిధిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కేంద్ర,రాష్ట్ర సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పసుపులేటి చలపతి మాట్లాడుతూ సంక్షేమ పథకాలను పంచాయతీలో ఇప్పటికే అర్హులైన వారికి అందజేస్తున్నామని,ఇంకా ఎవరైనా సంక్షేమ పథకాలతో అర్హత ఉండి పొందని వారిని గుర్తించి వారికి లబ్ధి చేకూరుస్తామన్నారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తామని,ఇందుకు పంచాయతీ, సచివాలయ సిబ్బంది సహకారం తీసుకుంటామన్నారు. పంచాయతీ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షబానా,బోయపాటి మురళి, వార్డు మెంబర్ నాగరాజు,శ్రీనివాసులు మరియు పంచాయతీ సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.